# భోగి మంటల్లో పడి వికలాంగుడు మృతి

**వై రామవరం, పెన్ ఫవర్, జనవరి 15 :** భోగి రోజు వేసిన మంటల్లో చలి కాగుతూ ప్రమాదవశాత్తు జారిపడి గాయాలైన వికలాంగుడు పడాల నాగబాబు (49 ) బుధవారం మృతి చెందాడని వై రామవరం ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి భోగిమంటల్లో ప్రమాదవశాత్తు పడి గాయపడ్డాడని తెలిపారు. వెంటనే బాధితుణ్ణి వై రామవరం ఆస్పత్రికి కుటుంబ సభ్యుల సహకారంతో తరలించడం జరిగిందని తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని అన్నారు. బుధవారం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. గతంలో అతనికి రెండు కాళ్లు తీసివేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరించిన రేవు శ్రీను.



**కె గంగవరం పెన్ పవర్ జనవరి 15:** పెన్ పవర్ 2025 క్యాలెండర్ ను బుధవారం టిడిపి సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) ఆవిష్కరించారు.కోటిపల్లిలో పప్పుల శ్రీనుబాబు (రేవు శ్రీను) ఇంటిదగ్గర పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం సంచలన వార్తలు ప్రచురిస్తున్న, ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తన కలం ద్వారా తీసుకు వెళ్తున్న పెన్ పవర్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పెన్ పవర్ తెలుగు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోటిపల్లి సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు

**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 15:** పెద్దేవం గ్రామంలోని ఎస్సీ ఏరియాలో టీడీపీ నాయకులు తిగిరిపల్లి కనకరత్నం ఆధ్వర్యంలో యూత్ సభ్యులు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు ముగ్గులు పోటీలలో పాల్గొని రకరకాల రంగులతో ముగ్గులు వేశారు. ఈ ముగ్గులు అందరిని ఆకర్షించాయి. ఈ ముగ్గులు పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.





# గెలిచిన కోడి

## -కోట్లలో పందాలు
## -కోళ్ల రక్తంతో తడిసిన బరులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 15:** న్యాయస్థానాల ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్వహించిన కోడిపందాల్లో కోడి విజయం సాధించింది. జనవరి ప్రారంభం అవుతుందనగానే కోడిపందాల హడావుడి ప్రారంభమవుతుంది. ఎక్కడెక్కడ వీటిని నిర్వహించాలి, ఎవరి ఆధ్వర్యంలో జరగాలి, వీటి నిర్వహణకు ఎవరి వద్ద నుండి అనుమతి తీసుకోవాలి అనే సమాచారాన్ని సేకరిస్తారు. ఇదిలా ఉంటే కోడిపందాల నిర్వహణకు అడ్డుకట్ట వేయాలని ఈ పందాలు జరగకూడదని పోలీస్, రెవెన్యూ శాఖ ఆర్భాట ప్రకటనలు చేయడం పరిపాటిగా ప్రతి ఏడాది జరుగుతూనే ఉంది. అంతేకాకుండా పట్టణాల్లో గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రజలను జాగ్రత్త పరిచారు. కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెండు శాఖలు ఆర్భాట ప్రకటనలు చేయడం చివరకు భోగి ప్రారంభం నుండి సంక్రాంతి మూడు రోజులు పాటు ప్రతి గ్రామంలో ఈ పందాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. చివరకు పోలీస్ రెవెన్యూ శాఖలను వెక్కిరిస్తూ కూడి విజయాన్ని సాధిస్తుంది. కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పోలీస్ రెవెన్యూ శాఖలకు భారీ ఎత్తున ముడుపులు అందుతూనే ఉన్నాయి. చివరకు న్యాయస్థానాల ఆదేశాలు గాల్లో కలిసిపోతున్నాయి. సంక్రాంతి మూడు రోజుల అనంతరం పోలీస్ శాఖ అక్కడక్కడ దాడులు చేసి తూతూ మంత్రంగా కేసులు నమోదు చేయడం జరుగుతోంది. ఆ విధంగానే ఈ ఏడాది కూడా కోడిపందాలు భారీ ఎత్తున జరిగాయి. అంతేకాకుండా గుండాట, జూదం జోరుగా సాగాయి. ఇక మద్యం అయితే ఏరులై పారింది. భారీ ఎత్తున డేకరేషన్లతో యూట్యూబ్ ప్రకటనలతో ఎక్కడెక్కడ ఈ పందాలు నిర్వహిస్తున్నారో తెలియజేశారు. దీంతో గత మూడు రోజులుగా ఈ పందాలు జోరుగా హెూరుగా సాగాయి. వందలాది కోళ్లు నేలకొరిగాయి. వాటి రక్తంతో బరులు తడిసి ముద్దయ్యాయి. వీటి పందాలు కాసి అనేకమంది డబ్బులు పోగొట్టుకుని వెనుతిరి గారు. పందాల్లో డబ్బులు పోగొట్టుకున్న వారు బరుల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల్లో మద్యం సేవించి అక్కడే పడిపోయారు. ఇక తాడేపల్లిగూడెంలో అయితే మూడో రోజు అయిన బుధవారం కోటి రూపాయలు, కోటిన్నర రూపాయలు పందాలు నిర్వహించారు. వీటిని చూడడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనేకమంది ఇక్కడికి వచ్చారు. ఈ పందాల్లో వందలాదిమంది పాల్గొని లక్షల రూపాయలు కాసారు. ఇన్ని జరిగిన పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు కన్నీ ఎత్తైన చూడలేదు. ఫోన్లు చేసిన వారు ఎత్తలేని పరిస్థితి. ఇక పోలీసులు అయితే వారికి స్టేషన్ మామూళ్ల అందజేయడం పందాలు నిర్వాహకులకు ఆనవాయితీ. ఇవి కాకుండా ఏ ప్రాంతాల్లో ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బరులకు కానిస్టేబుల్ వచ్చి బంధాల నిర్వహకుల వద్దకు నుంచి మామూలు తీసుకుని వెళ్లడం జరిగింది. అయితే గుండాట జూదం వంటివి జరుగుతున్న వారు చూసి చూడనట్లు నటించి పందాల నిర్వాహకులు వద్ద నుంచి మామూలు తీసుకుని వెళ్లారు. ఈ పందాలు టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. బుధవారం సాయంత్రం మాత్రం పోలీసులు దాడులు చేసినట్లు ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. గురువారం కూడా ఈ పందాల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా చూడడానికి భారీ ఎత్తున కార్లు మోటార్ సైకిళ్ళపై పందెం రాయుళ్లు రావడంతో కోడిపందాలు జాతరను తలపించాయి. రాత్రి పగలు అని తేడా లేకుండా వీటిని నిర్వహించారు.

## జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్న క్రికెటర్ కోన శ్రీకర్ భరత్.




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 15:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామిగోపాల స్వామి ఆలయం ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. విశాఖపట్నం నికి చెందిన ఇంటర్నేషనల్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ బుధవారం శ్రీ జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి ఎ . శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.



# హరిదాసులు సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు

పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 15 : సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో హరిదాసుల పాత్ర వెలకట్టలేనిదని హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు పేర్కొన్నారు. హిందూ ధర్మ రక్షా సమితి, గ్రామస్థుల ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో గల శివాలయంలో బుధవారం హరిదాసుకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా జగన్నాథపురానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగైన హరిదాసు కొనపాకుల శ్రీనివాస్ ను పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ రక్ష సమితి సభ్యులు మాట్లాడుతూ హరిదాసు అనగా శ్రీ మహా విష్ణువుకి ప్రతిరూపమని, మనుషులు ఇచ్చే దానధర్మాలు అందుకొని వారికి ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు కలగాలని దీవించేవారు హరిదాసులని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 15:** అన్న దేవరపేట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని చిన్నారులకు ఆటపాటల పోటీలు నిర్వహించటం జరిగింది. చిన్నారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు చిన్నారుల ఆటపాటలకు ముగ్దులయ్యారు. ఆటపాటల్లో గెలిచిన వారికి కమిటీ వారు బహతులు అందజేశారు.

# పెదపళ్ళలో సినీ నటుడు పింగ్ పాంగ్ సూర్య సందడి.

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 15:** ప్రముఖ సినీ నటుడు పింగ్ పాంగ్ సూర్య బుధవారం పెదపళ్ళలో జరిగిన పోలేరమ్మ గవ్వ ఉత్సవంలో పాల్గొన్నారు.మకర సంక్రాంతి పండుగను తన అమ్మమ్మ ఊరు అయిన పెదపళ్లలో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సాధ్యమైనంతవరకు సంక్రాంతి పండుగకు పెదపళ్ళ రావడం, బంధువులు, చిన్ననాటి స్నేహితులతో గడపడం తనకు పరిపాటి అన్నారు. సినీ నటుడు పింగ్ పాంగ్ సూర్యతో ఫోటోలు దిగడానికి స్థానికులు ఆసక్తి కనబరిచారు.



# కృష్ణవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, జనవరి 14:** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతకు ముగ్గులు, స్పూన్, చైర్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి జ్యోతుల మణి బహుమతి ప్రధానం చేశారు. ఇంతటి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు ఏర్పాటు చేసిన కృష్ణవరం లయన్ యూత్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు (సుబ్బు), కూటమి నాయకులు, లయన్ సుబ్బు యూత్ పాల్గొన్నారు.



## అన్నపూర్ణ దేవి ఆలయాన్ని సందర్శించిన అంతర్జాతీయ క్రికెటర్ కె.ఎస్ భరత్.



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 15:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలిసిన అన్నపూర్ణాదేవి ఆలయాన్ని బుధ వారం అంతర్జాతీయ క్రికెటర్ కె.ఎస్ భరత్ అన్నపూర్ణాదేవి ని అద్దంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భరత్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్, శ్యామ్ లు పాల్గొన్నారు.

## హరిదాసును సన్మానించిన రంప ఎర్రంపాలెం గ్రామస్తులు



**గోకవరం, పెన్ పవర్, జనవరి 15 :** ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు గ్రామంలో హరినామ సంకీర్తనతో నగర సంకీర్తన చేసిన ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామానికి చెందిన సాతాన వైష్ణవ కుటుంబానికి చెందిన హరిదాసు బెజవాడ పవన్ కుమార్ ను రంప ఎర్రంపాలెం గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి నగదు బహూకరణ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ హరినామము మహా పాతకాలను నశింపజేసే శక్తివంతమైన నామమని అటువంటి హరినామ సంకీర్తనతో నెలరోజుల పాటు గ్రామ ప్రజలకు వీనుల విందు చేసిన యువ హరిదాసు పవన్ కుమార్ ను గ్రామ పెద్దలు అందరూ కలిసి సత్కరించడం శుభపరిణామని అన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకుడు సత్యం శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని భారతీయ సంస్కృతిని పరిరక్షించే ఇటువంటి కార్యక్రమాలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని పవన్ కుమార్ లాంటి యువకుడు సంప్రదాయ కళను వదలకుండగా తాతల తండ్రుల నాటి వారసత్వాన్ని కొనసాగిస్తూ హరిదాసు వృత్తిని స్వీకరించి మన సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నందుకు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజమండ్రి జిల్లా సత్సంగ ప్రముఖ కొరవతి సత్యనారాయణ, దేవలంక పెద్ద కాపు, గోసంశెట్టి సత్యనారాయణ, గోసంశెట్టి సూర్యనారాయణ, బెల్లం తదితరులు ఉన్నారు

## తండ్రి జ్ఞాపకార్థం నూతన వస్త్రాలు పంపిణీ తోట రామకృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 25:**పెద్దేవం గ్రామానికి చెందిన తోట రంగారావు 6వ వర్ధంతి పురస్కరించుకుని వారి కుమారుడు వైఎస్ఆర్సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో కొంతమంది పెద్దలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

# ఆనాటి ఆ స్నేహమానంద గీతం...





### ఆ జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం...

### స్నేహితులతో మమేకమైన ఎమ్మెల్యే నల్లమిల్లి..

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 15**

ఎరా రాఘవ ఎలా ఉన్నావ్..!

రాము బాగున్నాను..!

గంగిరెడ్డి ఆరోగ్యం ఎలా ఉంది...! పిల్లలు ఏం చేస్తున్నారు..? అంటూ ఆ చిన్ననాటి స్నేహితులను పలుకరిస్తూ మమేకమవుతు పరస్పర ఆలింగనాలు, ఆహ్వానాలతో పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయికకు వేదికయింది పాలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన చిన్ననాటి మిత్రులతో కలిసి కుతుకులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-80 సంవత్సరాల మధ్య పదవ తరగతి వరకు చదువుకున్నారు. తన మిత్రుడు రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు అందరం ఒకసారి కలిసి అలాయ్ బలాయ్ అంటూ రామకృష్ణారెడ్డిని అభినందించాలని ఆలోచన చేయడంతో మిత్రుల కలయిక అంకురార్పణ జరిగింది. ఒకరినొకరు పలకరించుకుంటూ ఆనాటి ఆ స్నేహమానంద గీతం... ఆ జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం అంటూ... గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి అల్లర్లను, తోటి వారిపై చేసిన చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని మరీ నవ్వుకున్నారు. కుటుంబ సభ్యులతో సమీకృతమైన స్నేహ కలయిక ఆశాంతం వేడుకగా సాగింది. హైదరాబాద్, విశాఖపట్నం, దూరతీర ప్రాంతాల నుంచి వచ్చిన మాట్లాడుకుంటూ మన బ్యాచ్ లో రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే కావడం ఒక ఎత్తు అయితే సీటు సంపాదించుకోవడం గెలుపు సాధించడం వంటి సంఘటనలు గర్వకారణం అంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తన ఎమ్మెల్యే గిరిని రామకృష్ణారెడ్డి పక్కనపెట్టి బాల్య మిత్రులతో గడుపుతూ నాలుగు దశాబ్దాల వెనకకు వెళ్లి మరీ సంభాషించుకోవడంలో నవ్వులు పువ్వులై విరిసాయి. అంతరాలు, వయసు మర్చిపోయి గడిచిపోయిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆనాటి మిత్రులందరూ తమ భార్యాబిడ్డలను పరిచయం చేసి, వారు చేస్తున్న వ్యాపార, వ్యాపకాలను వివరించారు.

ఈ కలయిక ఒక కారణమైన సత్తిరెడ్డి, గొలుగూరి వీరా రాఘవరెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి లు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులను ఆ చిన్ననాటి స్నేహితులు భార్య బిడ్డల సమితులై సత్కరించి వారి అభిమాన, ఆప్యాయతలను చాటుకున్నారు. నా మిత్రులందరిని మరోసారి కలవడం నా కుటుంబాన్ని వారు సత్కరించటం ఎన్నటికీ మరిచిపోలేనన్నారు.







## వైభవంగా సత్తెమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 15:** పెద్దాపురం నుంచి జగ్గంపేట వెళ్లే ప్రధాన రహదారిలో వేంచేసి ఉన్న సత్తెమ్మ అమ్మవారి 51వ జాతర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈమహోత్సవాల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈజాతర మహోత్సవాల్లో భాగంగా గరగల నృత్యాలు, పెద్దపులి ఆటలు, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణాసంచా, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



# ముగ్గు వేయటం ఒక కళ



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్ జనవరి 15:**ముగ్గు వేయడం ఒక కళని ఉండి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెన్మెత్స రామకృష్ణంరాజు, డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు.ఉండి మండలం కలిసిపూడి గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళను అంతరించ పోకుండా కాపాడు కోవాలని కోరారు. ఎం పి టిసి సభ్యులు, సంస్థ కో ఛైర్మెన్ దంగేటి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తాను చేసే సేవా కార్యక్రమాలకు ప్రజలు సహకారం ఏంతో ఉందన్నారు. ఈ కార్యక్రమానికి దాతల సహాయం మరువు రానిదన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మన నాగబాబు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో వరుసగా రేష్మ, శిరీష, పావని మొదటి మూడు బహుమతులు పొందారు. 30 మందికి బహుమతులు అందజేశారు.

## సంక్రాంతి సంప్రదాయాన్ని కొనసాగించాలి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 15:**సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని,సంస్కృతిని కొనసాగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, మహిళా రంగం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం భాగ్యలక్ష్మీపేట 19వ వార్డులో మహిళలకు ముగ్గులు పోటీలు, పిల్లలకు స్లోసైకిల్,

లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి, రెండు, మూడు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ విశ్వేశ్వర రావు,

సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు పుట్టా వేణుగోపాల చౌదరి, మాదవి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పత్తి వీరాస్వామి,డివైఎఫ్ఐ నాయకులు శిద్దిరెడ్డి శేషుబాబు, పోతు శ్రీనివాసు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణంలో యువత చెడు మార్గాలైన పేకాట,జూదం, కోడిపందాలు, అశ్లీల చిత్రాలు వైపు మళ్ళకుండా ఉండడానికి డివైఎఫ్ఐ, సిఐటియు,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీలు పెట్టడం మంచి అలవాటు గా చేసుకున్నారన్నారు. మంచి సాంప్రదాయంతో పిల్లలు పెద్దలు ఆటపాటలతో కుటుంబ సమేతంగా కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో గత 40 సంవత్సరాల నుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆటపోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అయినాల సత్యనారాయణ, జవ్వాది శ్రీను,రాజాన గోవిందు,భాగ్యలక్ష్మీపేట మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రబల తీర్థం



**కె.గంగవరం పెన్ పవర్ జనవరి 15:**కె.గంగవరం మండలంలోని శివల శివారు కొనరేవుపాడు గ్రామంలో వేంచేయుచున్న పాపమ్మ తల్లి అమ్మవారు మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రబల తీర్ధం కనులపండుగా జరిగింది.మండలం లోని దంగేరు,శివల,కుడుపురు,గుడిగళ,కుందురు దేవస్థానాల నుండి సుబ్రహ్మణ్య స్వామి మరియు,మార్కండేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులను ప్రబల పై కొలువుదీర్చి మేళా తాళాల నడుమ అంగరంగ వైభవంగా భక్తులు ఆయా గ్రామాల్లో ఊరేగింపుగా ప్రబలను తీసుకుని అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్దకు చేరుకుని అమ్మవారి దర్శనం చేయిస్తారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడుతున్నది.ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా ప్రబల కనిపిస్థాయి.వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలోభక్తులు తరలివస్తారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు క్యూ లైన్ల ద్వారా అమ్మవారి దర్శనము చేయించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.వివిద ప్రాంతాల నుండి అధికసంఖ్యలోభక్తుల తరలి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కె.గంగవరం ఎస్.ఐ. జానీ భాష, సిబ్బంది పర్యవేక్షింయించారు.

# ఏయూ గ్రౌండ్లో నిర్వహించిన జీవీఎల్ సంక్రాంతి సంబరాలు

## పోటీలలో ప్రథమ బహుమతి మధురవాడ శ్రీ లక్ష్మీ నరసింహ కోలాట బృందం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 15:** శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు సునీత ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులను కోలాటం విజేతలను సత్కరించిన మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ ఆంధ్ర యూనివర్సిటీ విశ్వ విద్యాలయంలో జివిఎల్ నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో సంక్రాంతి పర్వదినాన మంగళవారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో పట్టణంలో పల్లె వాతావరణం తలపించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు అద్భుతంగా ఏర్పాట్లు చేసారు. ఈ సంబరాలు జనవరి 11నుండి 14వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఉండేవారు పల్లెలను సందర్శించే ఆహ్లాదం పొందేందుకు ఆసక్తి చూపుతూ భారీగా పాల్గొన్నారు. సంబరాలలో ముఖ్యంగా హరిదాసులు. బసవన్నలు పల్లె నివాసాల వద్ద ఫొటోలు దిగేందుకు ఎక్కువ ఆశక్తి కనబరిచారు. మూడురోజులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ దుష్శాలువాలతో సత్కరించి మోమేంటోలు అందచేసి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు, సునీత, కల్యాణి ఆధ్వర్యంలో కోలాటం నృత్యం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 45 బృందాలనుండి 510 మంది సభ్యులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కొళాటం పోటీలలో మధురవాడ నుండి పాల్గొన్న శ్రీ లక్ష్మీ నరసింహ కోలాటం బృందం గురువు సిరిపురపు సంతోషి బృందం నకు ప్రముఖ ఐడిబీఐ ఏజిఎం నరేష్ చేతుల మీదుగా మాజీ రాజ్య సభ సభ్యులు జీవీల్ ప్రథమ బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో జీవీల్ మంగళవారం మాట్లాడుతూ ప్రస్తుత ఒడిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలుగు ప్రజలను ఉద్దేశించి పంపించిన వీడియోను స్క్రీన్ పై ప్రదర్శించారు. అనంతరం సంక్రాంతి కార్యక్రమాలలో సాంస్కృతికి కార్యక్రమాలు ప్రారంభించారు. ముఖ్యంగా ప్రజలను ఉద్దేశించి సైబర్ క్రైమ్ లో ఎవరైనా బాధితులు నష్టపోతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సీనియర్ కామెడీ నటులు రాజబాబు ఎంతగానో కామెడీ మరియు డాన్స్ తో అలరించి సందర్శకులను ఆకట్టుకున్నారు. శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు సునీత మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక బృందాలతో దేవాలయాలలో హిందూ ఉత్సవాలలో హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవాలయాలలో సేవా కార్యక్రమాలు కోలాట నృత్య ప్రదర్శనలు చేస్తూ రాబోయే తరం మరింత ఆశక్తి కనబరిచే విధంగా ప్రదర్శనలు ఇస్తున్నామని తెలిపారు. మాజీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో అవకాశం ఇచ్చినందుకు జీవీఎల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ఆచారాలు కాపాడుకుందాం

## సంక్రాంతి రోజున భజన

## సిపిఎం జిల్లా నేత చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 15:-** గిరిజన సంప్రదాయాలు కాపాడుకుందా మనీ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. గురువారం మకర సంక్రాంతి పురస్కరించుకొని, అంజలి శనివారం పంచాయితీ, చిన్నయ్య పాలెం గ్రామంలో గిరిజన ఆచార సాంప్రదాయాలు ప్రతిభంభించేలా గిరిజనులతో కలిసి భజన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గడిచిన 20 సంవత్సరాల సంస్కృతి లేదని అన్నారు. ఇది గిరిజన ఆదివాసి జాతికే ప్రమాదమని అభివర్ణించారు. గిరిజన ఆదిమ జాతి గిరిజనులు క్రిస్టియన్ మతంలో చేరి దింసాను త్యాన్ని మర్చిపోయారని గుర్తు చేశారు. ఇది అత్యంత బాధాకరమైన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. ఎవరు మతాలు ఎవరు దేవుళ్ళు వారి ఆచార్య సంప్రదాయాలు వారివని అయినప్పటికీ తల్లి లాంటి గిరిజన ఆదివాసి సాంస్కృతిని మరువ వద్దని రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. మరోవైపున టూరిజం పేరుతో కార్పొరేట్ శక్తులు ముందుకొస్తున్నారని దీనిని అడ్డుకోకపోతే భవిష్యత్తు గిరిజన ప్రాంతం ప్రశ్నార్ధకంగా మారుతుందని గుర్తు చేశారు.

# జన ప్రభంజనం జగ్గన్న తోట ప్రభల తీర్థం





- కొలువుదీరిన ఏకాదశ రుద్రులు
- జనంతో కిక్కిరిసిన కొబ్బరితోటలు

**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,15:**అంబేద్కర్ కోనసీమ జిల్లా , అంబాజీపేట మండలంలోని జగ్గన్న తోట ప్రభల తీర్థం బుధవారం కనుల పండుగగా సాగింది. జన ప్రభంజనంతో జగ్గన్న తోట భక్త సంద్రంగా మారింది.?జగ్గన్నతోట తీర్థంలో కొలువుతీరిన ప్రభలు వివిధ రకాల అలంకరణలతో భక్తులను ఆకట్టుకున్నాయి. గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి, గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి, వ్యాఘేశ్వరం వ్యాఘ్రేశ్వరస్వామి, కె.పెదపూడి మేనకేశ్వరస్వామి, ఇరుసుమండ ఆనందరామేశ్వరస్వామి, వక్కలంక కాశీవిశ్వేశ్వరస్వామి, నేదునూరు చెన్నమల్లేశ్వరస్వామి, ముక్కామల రాఘవేశ్వరస్వామి, మొసలపల్లి మధుమానంత భోగేశ్వరస్వామి, పాలగుమ్మి చెన్నమల్లేశ్వరస్వామి, పుల్లేటికుర్రు అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి ప్రభలు తరలి వచ్చాయి. శిలాతోరణాలు, వరి కంకులు, గుమ్మడికాయ, పలు రకాల పుష్పమాలలతో ప్రభలను అలకరించారు.తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మారే ఈ తీర్ధనికి రాష్ట్ర నలు మూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాది సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.కౌశిక అవతల వైపు ఉన్న గంగలకుర్రు అగ్రహారంవేరేశ్వర స్వామి ప్రభ,గంగలకుర్రు చెన్న మల్లేశ్వర స్వామి ప్రభ కౌశిక దాటి ప్రవేశించే దృశ్యం చూపరులను గగుర్పాటుకు గురిచేసింది.శరభ శరభ అశ్శరభ శరభ అంటూ బరువైన ప్రభలను యువకులు అవలీలగా భుజానా ఎత్తుకొని కౌశిక నదిలోకి దిగి భక్తి భావంతో కౌశిక నది దాటి తీర్థంలోకి ప్రభలను తీసుకువచ్చారు.తీర్థం జరిగే తోటతో పాటు చుట్టూ ఉండే కొబ్బరి తోటలు, వరి చేల గట్లు , రోడ్డులు పంట కాలువ గట్లు జనంతో కిక్కిరిసిపోయాయి. ప్రభలు కౌశిక దాటిన తీరును జనం పోటీ పడుతూ మరీ ఆసక్తిగా తిలకించారు. సాంప్రదాయ వస్త్ర ధారణతో యువతీ, యువకులు ఫోటోల కోసం పోటీ పడ్డారు. ప్రభల ఊరేగింపు సాంప్రదాయ పద్ధతిలో సాగింది.వ్యాగ్రేశ్వరం నుండి వ్యాగ్రేశ్వరస్వామి ప్రభ తీర్థంలోకి వచ్చినప్పుడు మిగిలిన ప్రభలను గౌరవ సూచకంగా స్వాగతం చెబుతూ ఒక సారి పైకి ఎత్తారు.తీర్థం జరిగే ప్రాంతం వేలాది సంఖ్యలో జనం కిక్కిరిసిపోయింది.కొత్తపేట డిఎస్పీ వై.గోవిందరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# వికలాంగులు, వృద్ధులకు దుస్తుల పంపిణీ.




దుస్తులు అందజేస్తున్న పినపళ్ల సర్పంచ్ సుభాష్.


**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 15:**రాజమహేంద్రవరం నగరంలోని సౌజన్య మనోవికాస్ సంస్థ నందు గల మానసిక వికలాంగులకు, స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమంలో గల వృద్ధులకు జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి కార్యదర్శి, పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్ దుస్తులు పంపిణీ చేశారు. వారి కుటుంబ సభ్యులు, ఆయన బుధవారం సంక్రాంతి పండుగ నేపథ్యంలో పూర్వీకులు, అన్న సంగీత సాయి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవారికి, ఆపన్నులకు అండగా నిలవడమే సంక్రాంతి స్ఫూర్తి అని అన్నారు. సంక్రాంతి పండుగ నాడు పెద్దలను, పూర్వీకులను స్మరించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వారి పేరుతో పేదలకు చేయూత నందించడం మన ఆచారమన్నారు. దీంతో సంస్థ నిర్వాహకులు సర్పంచ్ సుభాష్ ను కుటుంబ సభ్యులను అభినందించారు.

# జాతర మహోత్సవాల్లో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 15:** జగ్గంపేట గ్రామ దేవత శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారి జాతర కనుమ పండుగ సందర్భంగా బుధవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గండేపల్లి మండలం నాయికంపల్లి గ్రామంలో సత్తెమ్మ తల్లి, పోచమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో రమేష్ పాల్గొన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సింహాద్రి అప్పన్న ఆలయంలో 'గజేంద్ర మోక్షం'





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 15:**ప్రతీ సంవత్సరం సంక్రాంతి కనుమ పర్వదినం రోజున సింహచలం దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వరాహా లక్ష్మీనృసింహస్వామి వారు కొండపై నుండి మెట్ల మార్గం లో వచ్చి కొండ క్రింద జరిగే గ్రామ తిరువీధి లో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించి కొండ దిగువున ఉన్న పూలతోటలో అప్పన్న మకరవేట ఉత్సవాన్ని(గజేంద్ర మోక్షం) ఘనంగా నిర్వహించారు.

ఈ సుందర దృశ్యం చూసి భక్తులు తరించారు.

# భళా అమ్మాయిలు.. వన్డే చరిత్రలోనే భారత్ బిగ్గెస్ట్ విన్!

- రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్, భారత్ మధ్య మూడో వన్డే
- 304 పరుగుల తేడాతో భారత్ భారీ విజయం
- 50 ఓవర్లలో 435 రన్స్ చేసిన భారత మహిళా జట్టు
- 130 పరుగులకే ఆలౌట్ అయిన ఐర్లాండ్ టీమ్
- శతక్కొట్టిన ప్రతీకా రావల్ (154), స్మృతి మంధాన (135)
- మూడు మ్యాచుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్ మహిళా జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత మహిళా జట్టు భారీ విజయం నమోదు చేసింది. ఏకంగా 304 పరుగుల తేడాతో గెలిచి భారత మహిళల వన్డే క్రికెట్ చరిత్రలోనే బిగ్గెస్ట్ విన్‌ను నమోదు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత మహిళా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 435 రన్స్ చేసింది. 436 పరుగుల భారీ లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఐర్లాండ్ కేవలం 130 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లు విజృంభించడంతో ఐర్లాండ్‌కు ఘోర పరాజయం తప్పలేదు. ఐర్లాండ్ బ్యాటర్లలో ఫోర్బ్స్ 41, ఓర్లా 36 రన్స్‌తో పర్వాలేదనిపిస్తే.. మిగతా ప్లేయర్లు ఘోరంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, తనుజా 2 వికెట్లు పడగొట్టగా... సంధు, మిన్ను మణి, సయాలీ తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా బ్యాటర్లు ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఐర్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతీకా రావల్ బౌండరీల వర్షం కురిపించారు. ఈ ఇద్దరు తొలి వికెట్‌కు ఏకంగా 233 పరుగుల రికార్డుస్థాయి భాగస్వామ్యం అందించడం విశేషం. ఇద్దరూ కూడా శతక్కొట్టారు. ప్రతీకా రావల్ (154), స్మృతి మంధాన (135) భారీ సెంచరీలు బాదారు. అలాగే రిచా ఘోశ్ 59, తేజల్ 28, హర్లీన్ 15 రన్స్ చేశారు. దీంతో 50 ఓవర్లలో భారత జట్టు 5 వికెట్లు కోల్పోయి 435 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2 వికెట్లు తీయగా... ఫ్రేయా, కెల్లీ, డెంప్సీ చెరో వికెట్ పడగొట్టారు.

ఇక ఈ విజయంతో టీమిండియా మూడు మ్యాచుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. 3–0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' రెండు కూడా ప్రతీకా రావల్‌కే దక్కాయి.

# 45 ఏళ్ళ వయసులో తాహిర్ డైవింగ్ క్యాచ్.. వైరల్‌గా మారిన రోనాల్డో సెలెబ్రేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా మాజీ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ కు వయసు కేవలం నెంబర్ మాత్రమే. 45 ఏళ్ళ వయసులోనూ తన స్పిన్ మాయాజాలంతో సత్తా చాటుతూ క్రికెట్ లో కొనసాగుతున్నాడు. స్పిన్ బౌలింగ్ తో పాటు మైదానంలో తన సెలెబ్రేషన్ తో ఈ సఫారీ స్పిన్నర్ బాగా వైరల్ అవుతాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్ లో అతను ఫుట్ బాల్ దిగ్గజం క్రిస్టియానో సెలెబ్రేషన్ తో అందరి దృష్టి ఆకర్షించాడు. అద్భుతమైన క్యాచ్ అందుకుంటూ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేశాడు. సూపర్ జెయింట్స్ ఛేజింగ్ చేస్తున్న సమయంలో ఇన్నింగ్స్ 7వ ఓవర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. 2 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసిన సూపర్ జెయింట్స్ లక్ష్యం దిశగా వెళ్తుంది. ఈ దశలో నమ్మశక్యం కాని క్యాచ్ తో తాహిర్ ఆ జట్టుకు షాకిచ్చాడు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్ లో డోనోవన్ ఫెరీరా వేసిన మూడో బంతిని మల్డర్ రివర్స్ స్వీప్ చేశాడు. అక్కడే పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న తాహిర్ డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. క్యాచ్ అనంతరం గ్రౌండ్ మొత్తం తిరుగుతూ రోనాల్డో సెలెబ్రేషన్ చేసుకోవడం హైలెట్ గా మారింది.

తాహిర్ సూపర్ క్యాచ్ తో మల్డర్ 9 పరుగులకే పెవిలియన్ కు చేరాల్సి వచ్చింది. ఈ క్యాచ్ తో మ్యాచ్ సూపర్ కింగ్స్ వైపుకు మళ్లింది. వయసు పెరిగినా తాహిర్ ఎనర్జీ అలాగే ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే డర్బన్ సూపర్ జయింట్స్ పై జోబర్గ్ సూపర్ కింగ్స్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో సూపర్ జయింట్స్ 141 పరుగులకే పరిమితమైంది.

# రికార్డు సృష్టించిన స్మృతి మంధాన... తొలి భారత మహిళా క్రికెటర్‌గా ఘనత!



**రాజ్‌కోట్ వేదికగా భారత్, ఐర్లాండ్ మూడో వన్డే**


**ఆకాశమే హద్దుగా చెలరేగిన స్మృతి మంధాన**

**వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ (70 బంతుల్లో) చేసిన భారత మహిళా క్రికెటర్‌గా రికార్డు**

టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వన్డేల్లో అరుదైన రికార్డు సృష్టించారు. వన్డేల్లో అత్యంత వేగంగా సెంచరీ బాదిన భారత మహిళా క్రికెటర్‌గా రికార్డుకెక్కారు. కేవలం 70 బంతుల్లోనే ఆమె శతకం సాధించారు. రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో ఆమె ఈ ఘనత సాధించారు. ఇంతకుముందు ఈ రికార్డు హర్మన్ ప్రీత్ సింగ్ (87 బంతులు) పేరిట ఉండేది. కాగా, వన్డేల్లో స్మృతికి ఇది పదో సెంచరీ కావడం విశేషం.

ఈ మ్యాచులో ఆమె 80 బంతుల్లో 7 సిక్సర్లు, 12 ఫోర్ల సాయంతో 135 పరుగులు చేసి ఔట్ అయ్యారు. తొలి వికెట్‌కు ప్రతీక రావల్‌తో కలిసి స్మృతి రికార్డు స్థాయిలో 233 పరుగుల భాగస్వామ్యం అందించారు.

# త్రిప్తి దిమ్రీ సిసలైన సంక్రాంతి లుక్ చూశారా?



ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం



ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్

త్రిప్తి దిమ్రీ పరిచయం అవసరం లేదు. యానిమల్, బ్యాడ్ న్యూజ్ లాంటి చిత్రాలతో ఈ బ్యూటీ విజయాలు అందుకుంది. నటిగా ఒక్కో మెట్టు ఎక్కుతున్న క్రమంలోనే త్రిప్తి ఆషిఖి 3, ధడక్ 2 లాంటి సీక్వెల్ సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇలాంటి సమయంలో త్రిప్తికి అవకాశాలు అందినట్టే అంది మొహం చాటేస్తున్నాయని ప్రచారం సాగుతోంది. అయితే త్రిప్తిపై పని గట్టుకుని కొందరు కుట్ర చేస్తున్నారంటూ ఇటీవల బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

అయితే త్రిప్తి ఇలాంటి వాటికి స్పందించకుండా తన పనిపైనే శ్రద్ధ పెడుతోంది. ఈ భామ సోషల్ మీడియాల్లో అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంది. తన ఫాలోవర్స్‌ని వరుస ఫోటోషూట్లతో యంగేజ్ చేస్తోంది. తాజాగా త్రిప్తి డిజైనర్ శారీ లుక్ ఇన్ స్టాలో వైరల్ గా మారుతోంది. బాంబే టైమ్స్ ఈ కొత్త లుక్ ని షేర్ చేసి ఆసక్తికర క్యాప్షన్ ని ఇచ్చింది. ఈ ట్రెండ్ తో చీర విజువల్ గా మెస్మరైజ్ చేస్తోంది! అని వ్యాఖ్యను జోడించింది. త్రిప్తి దిమ్రీ సహా ఆలియాభట్, జాన్వీ కపూర్ ల డిజైనర్ లుక్ లను కూడా బాంబే టైమ్స్ షేర్ చేయగా ఇవన్నీ వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ అందగత్తెల నుండి ప్రేరణ పొందిన డిజైనర్ శారీ, కార్సెట్ బ్లౌజ్ డిజైన్లను చూడండి.. వీటిని మీరు బుక్‌మార్క్ చేయాలి అంటూ నేటితరాన్ని టీజ్ చేసింది.త్రిప్తి శారీ లుక్ చూడగానే ఈ సంక్రాంతికి స్పెషల్ డిజైనర్ శారీ, కార్సెట్ బ్లౌజ్ లుక్ యూత్ కి స్ఫూర్తిగా నిలుస్తోందంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కొత్త లుక్ త్రిప్తి అందాన్ని పదింతలు పెంచింది. ప్రస్తుతం ఈ స్పెషల్ లుక్ ఇంటర్నెట్ లో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది.



**ఆషిఖి 3 ఆఫర్ కోల్పోయిందా?**

బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ %-%ఆషిఖి%-%లో తాజా చిత్రం(ఆషిఖి 3)లో త్రిప్తి ప్రధాన పాత్రలో నటిస్తోందంటూ కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. అయితే త్రిప్తీ ఈ సినిమా నుంచి తప్పుకుంది అంటూ ఒక వర్గం మీడియాలో ప్రచారమైంది. అయితే ఈ పాత్ర కోసం దర్శకనిర్మాతలు తెరపై మరింత స్వచ్ఛమైన అమాయకంగా కనిపించే అమ్మాయి కావాలని భావిస్తున్నట్టు కథనాలొస్తున్నాయి. ప్రస్తుతం కథానాయికను వెతుకుతున్నారని కూడా గుసగుసలు వినిపించాయి. త్రిప్తీ ఇటీవల పరిణతి చెందిన, బోల్డ్ పాత్రలలో కనిపించింది. అందువల్ల ఆషిఖి 3లో పాత్రకు సరిపోదు అన్న ప్రచారం సాగింది.జూమ్ కథనం ప్రకారం..ఆషికి 3లో ప్రధాన పాత్ర పోషించడానికి కీలకమైన అంశం %-%అమాయకత్వం%-%. అది త్రిప్తీలో లేదని చిత్ర బృందం గమనించింది. కథానాయిక పాత్ర ప్రవర్తనలో స్వచ్ఛత అవసరం. ఆషికి ఒక క్లాసిక్, హృదయాలను టచ్ చేసే అందమైన ప్రేమకథ. అందుకే అలాంటి నటి కోసం వేచి చూస్తున్నారన్న ప్రచారం సాగింది. కానీ దీనిని దర్శకుడు అనురాగ్ బసు ఖండించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com